17 వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,8 మే 2024


# చిన్న జగ్గంపేటలో వంగా గీత ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ :** గొల్లప్రోలు మండలం చిన్నజగ్గంపేటలో పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాథం మంగళవారం వాడవాడలా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్న జగ్గంపేటలో మహిళలు వృద్ధులు ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతకు బ్రహ్మరథం పడుతూ పూలు జల్లి స్వాగతం పలికారు. మరి కొంతమంది మహిళలు మంగళహారతులు ఇస్తూ ఎమ్మెల్యేగా విజయం చేకూరాలని బొట్టు పెడుతూ దీవెనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత మాట్లాడుతూ చిన్నజగ్గంపేట సర్పంచ్ వమ్ము కాసులు వీరలక్ష్మి మా కుటుంబ సభ్యులు అన్నారు.

చిన్నజగ్గంపేటలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మల్లికాసుల తండ్రి ఒమ్ము చక్రం నుండి చిన్న జగ్గంపేటలో ప్రజలకు సేవ చేసే కుటుంబం అన్నారు. మీరంతా నన్ను ఎమ్మెల్యేగా దీవించండి మీ కుటుంబాలకు అండగా అని వంగా గీత ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఆమె వెంట గొల్లప్రోలు జడ్పీటిసి ఉలవకాయల నాగలావరాజు, గొల్లప్రోలు ఎంపీపీ అరిగెల రామన్న దొర, చందుర్తి వైఎస్ఆర్ పార్టీ నాయకుడు, ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు, కొడవలి మాజీ సర్పంచ్ మప్పన సోమరాజు, కొడవలి సర్పంచ్ బుర్ర రామచంద్రరావు, తాటీపత్రి సర్పంచ్ కట్ట బుల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ దాసం వెంకటేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యూవా భూతం..!






- ప్రమాదంలో ప్రజా ఆరోగ్యం..
- పల్లె, పట్టణాలు, నగరాల్లో విచ్చలవిడిగా వినియోగం..
- రోజుకు వేల బస్తాల వాటర్ ప్యాకెట్లు తయారీ, అమ్మకాలు..
- పర్యావరణంపై తీవ్ర ప్రభావం
- నిషేదం అమల్లో ఉన్నా చోద్యం చూస్తున్న తూరంగి పంచాయితీ యంత్రాంగం..
- నెలనెలా మామూళ్ళ పర్వం..
- కాకినాడ స్మార్ట్ సిటీలో జరుగుతున్న ఓపెద్ద దందా...!

100 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని స్మార్ట్ సిటీ కాకినాడ, కాకినాడ రూరల్‌లో వినియోగాన్ని పూర్తిగా నిషేదించారు. దీనిని పక్కాగా అమలు చేయాల్సిన రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ అధికారులు, తూరంగి పంచాయితీ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి పత్తా లేకుండా పోవడంతో కాకినాడ రూరల్ తూరంగి పంచాయితీ కార్యాలయం ఎదురుగా షెడ్ వేసి క్యువా పేరుతో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి..40 మైక్రాన్స్ ప్లాస్టిక్ ఫిల్మ్‌తో వాటర్ పేకెట్లు తయారుచేసి యధేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ రూ.కోట్ల అక్రమార్జన చేస్తున్నారు.రాజమహేంద్రవరం ఆటోనగర్‌లో కృష్ణ ఎంటర్‌ప్రైజస్ పేరుతో ఉన్న ఓ చీకటి కంపెనీలో ఫిల్మ్ రోల్స్ 40 మైక్రాన్స్‌వి క్యువా వాటర్ ప్లాంట్ పేరుతో ముద్రించి ఆ ఫిక్స్ రోల్స్ తూరంగిలోనివాటర్‌ప్లాంట్‌కితరలించి,నిబంధనలకు వ్యతిరేకంగా, పర్యావరణానికి ముప్ప కలిగేలా చేస్తున్నారు అక్రమార్కులు.

అధికారుల నిర్లక్ష్యంతో... ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారుల నిర్లక్ష్యంతో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నివారణ సాధ్యపడటం లేదు. స్మార్ట్ సిటీ నిబంధనల ప్రకారం120 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న కవర్ల వినియోగంపైఅధికారులుచాలాకఠినంగావ్యవహరించాలి.కానీ మామూ ళ్ళు తీసుకునితయారీనివదిలేస్తుండటం చాలా హాస్యాస్పదంగా వుంది.

ప్రభుత్వ నిబంధనలకుగండి..గుడికి,బడికి వెళ్ళినా, బజారుకు, కిరాణా షాపుకు, హెూటల్స్‌కు పోయినా, మార్కెట్‌కు వెళ్ళినా..ప్రతీఒక్కరు మంచినీళ్ళు తాగాలంటే వాటర్ ప్యాకెట్లు దర్శనం ఇస్తున్నాయి. వాటర్ ప్యాకెట్ మానవ జీవితంలో భాగంగా మారింది. మానవాళితోపాటు పర్యావరణానికి కీడు చేస్తున్న ప్లాస్టిక్ బ్యాన్ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. దీనిని వెంటనే నిషేదించాలని ఆదేశాలు జారీ చేసింది. తొలుత 75 మైక్రాన్ల లోపు మందం గల ప్లాస్టిక్‌ను నిషేదించిన తరువాత 120 మైక్రాన్ల మందం ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను పాటించడం లేదు.

ప్లాస్టిక్ దొంగతనంగా ఇస్తున్న కృష్ణ ఎంపోరియం..రాజమహేంద్రవరం ఆటోనగర్‌లో ఉన్న కృష్ణ ఎంపోరియం నుంచి సుమారు 80 వాటర్ ప్లాంటులకు ఫిల్స్ రోల్స్40 మైక్రాన్స్‌వి దొంగతనంగా ముద్రిస్తూ భారత ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగానకిలీవ్యాపారం చేస్తున్నారు. నిబంధనలను పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా పట్టణ వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి. వినియోగదారులకు రోగాలు పెంచుతున్నాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, దిగుమతి, పంపిణీపై కేంద్ర ప్రభుత్వం నిషేదం విధించినా యధేచ్ఛగా కాకినాడ స్మార్ట్ సిటీలో సాగుతున్న దందాపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :

ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. అంతేకాదు దానిని వినియోగిస్తున్న ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న వాటర్ ప్యాకెట్లు కవర్లు వాడటంతో జరిగే అనర్ధాలపై అవగాహన కరువైంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని పర్యావరణ ప్రేమికులు,స్వచ్ఛంద సంస్థలు మొత్తుకుంటున్నా అక్రమార్కులు పట్టించుకున్న పాపాన పోలేదు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ కవర్లపై ప్రజల్లో అవగాహన లోపించడం, దానిని వినియోగిస్తే ఎలాంటి అనర్ధాలు కలుగుతాయో తెలిపేవారు కాకినాడ స్మార్ట్ సిటీలో కానరావడం లేదు.

**యధేచ్ఛగా క్యూవా వాటర్ ప్యాకెట్లు..**

40 మైక్రాన్ల వాటర్ ప్యాకెట్ల కవర్లు నిబంధనల ప్రకారం తయారుచేసి బయట విక్రయిస్తే ఘోర నేరం. లక్ష రూపాయల జరిమానా, రెండవసారి ప్లాంట్ స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం, అవసరమైతే జైలుకు పంపే చట్టాలు ఉన్నాయి. కానీ నిషేదం అమలుకు ఏర్పాటు చేయబడ్డ యంత్రాంగం మామూళ్ళ మత్తులో జోగుతోంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ పర్యావరణానికి తీవ్ర విఘాతం కల్గిస్తుండగా, దానిని పట్టించుకోకపోవడం నేరంగా చెబుతున్నారు.యధేచ్ఛగా నకిలీ ఫిల్మ్ రోల్స్‌తో వాటర్ ప్లాంట్లకు తక్కువ మైక్రాన్‌ల వాటర్ ప్యాకెట్ల కవర్లు అందిస్తూ పర్యావరణానికి, మోదీ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా దొంగ వ్యాపారం చీకటిలో చేస్తున్నారు.

**స్మార్ట్ సిటీలో 40 మైక్రాన్ల దందా**

కాకినాడ రూరల్ మండలం తూరంగి పంచాయితీ దగ్గర క్యువా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా 40 మైక్రాన్ల వాటర్ ప్యాకెట్లు లక్షల్లో తయారుచేసి తక్కువ రేటు,నాణ్యతలేనివాటర్ అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. స్మార్ట్ సిటీ నిబంధనల ప్రకారంతక్కువమైక్రాన్ల వాటర్ ప్యాకెట్లు తయారు చేయటం అత్యంత నేరం. కానీ,తూరంగి పంచాయితీ కార్యదర్శి అవినీతితో యధేచ్ఛగా రెచ్చిపోయి ఈ దందా సాగుతోంది. జిల్లా కలెక్టర్ నివాస్, విజిలెన్స్ ఎస్పీ సుబ్బారెడ్డిలు పర్యావరణానికి హాని కలిగించే ఈదందాపైకఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







# పవన్‌పై టిడిపి వదిలిన బాణమా...?

- టిడిపి యువనేత లోకేష్‌కు ముఖ్య అనుచరుడుగా ఉన్న రాజేష్
- పవన్‌పై రాజేష్ మహాసేన వ్యాఖ్యలు దేనికి సంకేతం
- పవన్ ఓటమికి టిడిపి శిబిరం కృషి చేస్తుందా...?

**పిఠాపురం,మేజర్‌న్యూస్:**పవన్‌పై టిడిపి వదిలిన బాణమా...?టిడిపి యువనేత లోకేష్‌కు ముఖ్య అనుచరుడుగా ఉన్న రాజేష్ మహాసేన పవన్‌పై చేసిన వ్యాఖ్యలుదేనికిసంకేతం...?పవన్‌ఓటమికి టిడిపి శిబిరంకృషిచేస్తుందా...?ఇలాంటి ప్రశ్నలు జనసేన శిబిరం నుండి జోరుగా వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీలో మహాసేన రాజేష్ చేరినప్పుడు నుంచి కీలకంగా వ్యవహరిస్తున్నారు. టిడిపి సీట్లు ప్రకటించిన వేల మొదటి విడతలోనే పిగన్నవరం సీటు దక్కించుకునే అంత స్థాయికి ఎదిగారు మహాసేన రాజేష్.టిడిపి యువ నాయకుడు లోకేష్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న రాజేష్ జిల్లాలో యువ గళం పాదయాత్ర జరిగినప్పుడు కీలకంగా వ్యవహరించారు. దళిత సామాజిక వర్గంతో పిఠాపురం నియోజకవర్గం కోనపాపపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించి లోకేష్ ను ఆహ్వానించి తామంతా టిడిపి వెంటనే అనిప్రసంగించారు. అటువంటి మహాసేన రాజేష్ టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా కూటమి తరపున పిఠాపురం నుండి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శల బాణం ఎక్కుపెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశం అయింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పైకి టిడిపి వదిలిన బాణమే రాజేష్ మహాసేన అనే అనుమానం జనసేన శిబిరంలో మొదలైంది. పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ ను ఓడించేందుకు వైసీపీ అధినేత జగన్ కంటే చంద్రబాబె ఎక్కువగా కృషి చేస్తారన్న టాక్ చాలాకాలం నుండి బలంగా వినిపిస్తుంది. పిఠాపురం టిడిపి ఇన్చార్జిగా ఉన్న ఎస్వీఎస్ఎన్ వర్మ వ్యవహార శైలిపై జనసేన నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పవన్ పిఠాపురం నుండి విజయం సాధిస్తే వర్మకు రాజకీయ భవిష్యత్తు ఉండదు అన్న రాజకీయ వర్గాల హెచ్చరికలు నేపథ్యంలో వర్మ ముందుగానే జాగ్రత్త పడుతున్నారన్న చర్చ జోరుగా నడుస్తుంది. ఈ నేపథ్యంలో దళిత సామాజిక వర్గంలో మంచిపట్టున్న రాజేష్ మహాసేన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శల బాణం ఎక్కుపెట్టడం టిడిపి స్కెచ్ లో భాగమేనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలింగ్ తేదికి మరికొద్ది రోజులు మాత్రమే ఉండడంతో ఇలాంటివి మరికొన్ని రాజకీయ బాణాలు పవన్ కు తగలనున్నాయని రాజకీయ పండితులు చెబుతున్నారు. కూటమి నేపథ్యంలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయం సాధిస్తే లోకేష్ రాజకీయ భవిష్యత్తుకు, నియోజవర్గంలో వర్మ రాజకీయ భవిష్యత్తుకు అడ్డు తగులుతారని, అందుచేత పవన్ ఓటమికి వైసిపి కంటే టిడిపిని ఎక్కువగా కృషి చేస్తుందన్న వార్తలు ఇటీవల కాలంలో వెలువడ్డాయి. ఆ వార్తలకు బలం చేకూరుస్తూ... టిడిపి నాయకుడు రాజేష్ మహాసేన చేసిన వ్యాఖ్యలు జనసేన శిబిరంలో గుబులు పుట్టిస్తుంది.

# హెూమ్ ఓటుపై అవగాహన

**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** ఇంటి నుంచే ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వరలక్ష్మి తెలిపారు. మండలంలో 40 పోలింగ్ కేంద్రాల పరిధిలో మంగళ, బుధవారంలలో హెూమ్ ఓటును ఎన్నికల సిబ్బంది నిర్వహిస్తారన్నారు. మండలంలో 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శఋూతం కంటే అధికంగా వైకల్యం ఎక్కువగా ఉన్న వారు 120 మందికి ఇంటి నుంచే ఓటుహక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఇందుకు సంబంధించి బృందాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారినియమించారన్నారు. సెక్టార్ అధికారులతో వీఆర్వో, మైక్రో అబ్జర్వేర్, పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. హెూమ్ ఓటు ప్రక్రియ సక్రమంగానిర్వహించేలాఅన్నిచర్యలు తీసుకున్నారన్నారు.

# పవన్‌పై టిడిపి వదిలిన బాణమా...?

- టిడిపి యువనేత లోకేష్‌కు ముఖ్య అనుచరుడుగా ఉన్న రాజేష్
- పవన్‌పై రాజేష్ మహాసేన వ్యాఖ్యలు దేనికి సంకేతం
- పవన్ ఓటమికి టిడిపి శిబిరం కృషి చేస్తుందా...?
- టిడిపి అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ మాటలు టిడిపి అందరికీ వర్తిస్తుందా!





**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పవన్‌పై టిడిపి వదిలిన బాణమా...? టిడిపి యువనేత లోకేష్ కు ముఖ్య అనుచరుడుగా ఉన్న రాజేష్ మహాసేన పవన్‌పై చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం...? పవన్ ఓటమికి టిడిపి శిబిరం కృషి చేస్తుందా...? ఇలాంటి ప్రశ్నలు జనసేన శిబిరం నుండి జోరుగా వినిపిస్తున్నాయి.తెలుగుదేశం పార్టీలో మహాసేన రాజేష్ చేరినప్పుడు నుంచి కీలకంగా వ్యవహరిస్తున్నారు.టిడిపిసీట్లు ప్రకటించిన వేల మొదటి విడతలోనే పి గన్నవరం సీటు దక్కించుకునే అంత స్థాయికి ఎదిగారు మహాసేన రాజేష్. టిడిపి యువ నాయకుడు లోకేష్ కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న రాజేష్ జిల్లాలో యువ గళం పాదయాత్ర జరిగినప్పుడు కీలకంగా వ్యవహరించారు. దళిత సామాజిక వర్గంతో పిఠాపురం నియోజకవర్గం కోనపాపపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించి లోకేష్‌ను ఆహ్వానించితామంతాటిడిపి వెంటనే అనిప్రసంగించారు. అటువంటి మహాసేన రాజేష్ టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా కూటమి తరపున పిఠాపురం నుండి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పైవిమర్శలబాణం ఎక్కుపెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశం అయింది.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పైకి టిడిపి వదిలిన బాణమే రాజేష్ మహాసేన అనే అనుమానం జనసేన శిబిరంలో మొదలైంది. పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్‌ను ఓడించేందుకు వైసీపీ అధినేత జగన్ కంటే చంద్రబాబె ఎక్కువగా కృషి చేస్తారన్న టాక్ చాలాకాలం నుండి బలంగా వినిపిస్తుంది. పిఠాపురం టిడిపి ఇన్చార్జిగా ఉన్న ఎస్వీఎస్ఎన్ వర్మ వ్యవహార శైలిపై జనసేన నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పవన్ పిఠాపురం నుండి విజయం సాధిస్తే వర్మకు రాజకీయ భవిష్యత్తు ఉండదు అన్న రాజకీయ వర్గాల హెచ్చరికలు నేపథ్యంలో వర్మ ముందుగానే జాగ్రత్త పడుతున్నారన్న చర్చ జోరుగా నడుస్తుంది. ఈ నేపథ్యంలో దళిత సామాజిక వర్గంలో మంచిపట్టున్న రాజేష్ మహాసేన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శల బాణం ఎక్కుపెట్టడం టిడిపి స్కెచ్ లో భాగమేనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలింగ్ తేదికి మరికొద్ది రోజులు మాత్రమే ఉండడంతో ఇలాంటివి మరికొన్ని రాజకీయ బాణాలు పవన్ కు తగలనున్నాయని రాజకీయ పండితులు చెబుతున్నారు. కూటమి నేపథ్యంలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయం సాధిస్తేలోకేష్‌రాజకీయ భవిష్యత్తుకు, నియోజవర్గంలో వర్మ రాజకీయ భవిష్యత్తుకు అడ్డు తగులుతారని, అందుచేత పవన్ ఓటమికి వైసిపి కంటే టిడిపిని ఎక్కువగా కృషి చేస్తుందన్న వార్తలు ఇటీవల కాలంలో వెలువడ్డాయి.ఆ వార్తలకు బలం చేకూరుస్తూ... టిడిపి నాయకుడు రాజేష్ మహాసేన చేసిన వ్యాఖ్యలు జనసేన శిబిరంలో గుబులు పుట్టిస్తుంది.

**జనసేన తుని ఇన్ చార్జ్ దేవు మధు వీరేష్‌వినూత్న ప్రచారం ఓటర్లు ఫిదా..గాజు గ్లాసు గుర్తుపై ఓటవేసి టీ టైం ఉదయ్‌కి ఆఖండ మేజారిటీతో గెలిపించాలని ప్రార్ధన**

జనసేన కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ ఇన్ చార్జ్ దేవు మధు వీరేష్ వినూత్న ప్రచారం ... తొండంగి మండలం పైడికొండ గ్రామ పంచాయతీ పరిధిలో కాకినాడ ఎంపి అభ్యర్థి టీ టైం ఉదయ్ శ్రీనివాస్‌కి గాజు గ్లాసుపై ఓటు వేసి ఆఖండ మేజారిటీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఉపాధి హామీ కూలీల తో గుడ్ మార్నింగ్ జనసేన నిర్వహించారు.ఈ సందర్భంగా గునపంతో మట్టి తవ్వి పారతో గమేళాలో వేసి మట్టి దూరంగా మోసుకొని వెళ్లి మేరకచేసే కార్యక్రమంలో కూలీలకు సహయం చేసి వినూత్న ప్రచారాన్ని మధు వీరేష్ చేసి అందరిని ఆకర్షించారు.

మధు వీరేష్ ప్రచారానికి పెద్దఎత్తున మద్దత్తు ఇస్తూ టీ టైం ఉదయ్ గెలుపు అభివృద్ధికి మలుపు అని వందలాది మంది ఉపాధి హామీ కూలీలు పేర్కొన్నారు .అందరికీ టీ అందించి ఓటు వేయ్యాలని ప్రచారం చేసారు.కూటమి మ్యానిఫెస్టో ,సూపర్ ఆరు పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసైకులు నాయకులు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాజా కోట బద్దలు కాబోతోంది

- తునిలో కూటమి జెండా రెపరెపలు..
- ఇంటింటికి చీరలు పంచుతున్నా ఎలక్షన్ అధికారులు లేరా!
- అత్యధిక స్థానాల్లో కూటమి విజయం సాధిస్తుంది
- పిఠాపురం నుండి పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారు
- బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా పనిచేయ్యాలి
- కాకినాడ పార్లమెంటు తుని ఇంచార్జ్ దేవు మదు వీరేష్




**తుని,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో జనసేన, టిడిపి, బిజెపి కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని స్థాపిస్తుందని, పిఠాపురం నియోజకవర్గం నుండి పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంటు నుండి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్,తుని అసెంబ్లీ నుంచి దివ్య అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని జనసేన కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవు మదు వీరేష్ అన్నారు.

తుని జనసీన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో దేవు మధు వీరేష్ మాట్లాడుతూ...తుని నియోజకవర్గంలో జనసేనటిడిపి బిజెపి కూటమికి ప్రజల నుండి అపూర్వ స్పందనలభిస్తుందని, పది సంవత్సరాలు తుని నియోజకవర్గాన్ని ఏలిన రాజావారి కోటను బద్దలు కొడుతున్నామని, మరో రెండు రోజుల్లోరాజావారివద్ద కీలకంగా పని చేసిన నాయకులు జనసేన పార్టీలో చేరబోతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఏదో విధంగా విజయం సాధించాలని ఉద్దేశంతో రూ.550 కూడా విలువ చేయని చీరలను రూ.పది వేలని పంచి మహిళలను మభ్యపెడుతున్నారని, నోట్లు పంచి ఓట్లు కోనాలని చూస్తున్నారని, తుని నియోజకవర్గ ప్రజలు వీటన్నిటినీ గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి టీటైం తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్ కు గ్లాస్ గుర్తుపైన, తుని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్యకు సైకిల్ గుర్తు పైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించేందుకు నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని దేవు మధు వీరేష్ అన్నారు.

బూత్ స్థాయిలో జన సైనికులు, వీర మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు బిజెపి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి కూటమి విజయానికి కృషి చేయాలని, బూత్ ల వద్ద కేడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సీ విజిల్ యాప్‌తో అక్రమాలను పిర్యాదులతో ఎదుర్కోవాల్సి ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ,వీరమహిళలు,జనసైనికులు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

తూర్పుగోదావరి

బుధవారం

8 మే 2024



## కురిసిన వర్షంతో ప్రజలకు ఉపశమనం...



**కొత్తపేట,మేజర్‌న్యూస్‌:**రెండు నెలల నుంచి వేసవి తాపంతో అల్లాడిపోతున్న జనాలకు కాస్త ఉపశమనం కలిగింది. కొత్తపేటలో మంగళవారం భారీ వర్షం కురిసింది. గంటకు పైగా ఉరుములు, గాలులతో కూడిన భారీ వర్షం పడిింది. ఇటీవల కొద్ది రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు తల్లడిల్లిపోయారు.ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో వాతావరణం ఆహ్లాదభరితంగా మారి ప్రజలకువేసవితాపంనుంచి ఉపశమనం కలిగింది. మంగళ వారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా కాయడంతో వడగాల్పులతో మండల వాసులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై మధ్యాహ్న సమయంలో భారీ వర్షం కురవడంతో ఎండ నుండి ప్రజలు ఉపశమనం పొందారు. గంట సేపు ఏకదాటిగా కుండ పోత వర్షం కురవడంతో ప్రజలు సేద తీరారు.

## ముంబై చాతుర్మాస యాత్రకు మధ్వ సభ కమిటీ ప్రయాణం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉత్తరాది మఠాధీశులు సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో ముంబై నగరంలో నిర్వహించనున్న చాతుర్మాస్య దీక్ష పూజలలో పాల్గొనేందుకు కాకినాడ మధ్వ సభ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక భక్తుల బృందం బయలుదేరి వెళుతుందని కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి, కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు సంయుక్తంగా తెలిపారు.20వ తేదీన చేరుకోవడం జరుగుతుందన్నారు. రెండు రోజులపాటు ముంబై నగరంలో చాతుర్మాస్య పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామీజీకి భక్తులచే పాదపూజ నిర్వహణ అనంతరం తప్త ముద్ర ధారణ స్వీకరణ తదుపరి శ్రీ మూలరామ దేవా సంస్థాన పూజ పూజలో పాల్గొనడం జరుగుతుందని ఆయన వివరించారు. మధ్వ సభ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల సత్యాత్మ తీర్థ స్వామీజీ విశేష అనుగ్రహముతో నిర్వహించిన బృహతి సహస్ర యాగ ప్రసాద జ్ఞాపికను (రజిత బింద) స్వామీజీకి అందజేసి యజ్ఞ సేవా కర్తలందరికీ స్వామీజీ ఆశీస్సులను ఇప్పించద సాంగ్లీ నగరంలో వేంచేసి ఉన్న ఉన్న మహిమాన్వితులు శ్రీ సత్యవ్రత తీర్థ మూల బృందావన దర్శనం, 23వ తేదీ పండరీపూర్ క్షేత్రాన్ని చేరుకొని శ్రీ పాండురంగ స్వామి మరియు రకుమాదేవి లను దర్శించుకోవడం, అక్కడే వేంచేసి ఉన్న మఠ యతివరేణ్యులు శ్రీ సత్యధ్యాన తీర్థ మరియు శ్రీ వేదనిధి తీర్థ మూల బృందావనాలను దర్శించుకోవడం, 24వ తేదీన మలఖేడ శ్రీ అక్షోబ్య తీర్థులు, శ్రీ జయ తీర్థులు, శ్రీ రఘునాథ తీర్థులు తోపాటు మూల బృందావనాలను దర్శించుకుని అనంతరం కాకినాడకు బయలుదేరి 25న నగరానికి చేరుకుంటామని రాచూరి రాఘవేంద్రస్వామి వివరించారు.

# హోరాహోరీ ప్రచారం..!



**-నిమిషం తీరిక లేకుండా ప్రజల మధ్యలోకి అభ్యర్థులు**

**-గెలుపై ఎవరి ధీమా వారిది..**

**-బరిలో 10 మంది ఉన్నా.. ఇద్దరి మధ్యే పోటీ**

**గోపాలపురం,మేజర్‌న్యూస్ :** గోపాలపురం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలప్రచారంహోరాహోరీగా సాగుతోంది. నిమిషం తీరికలేకుండా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. పోలింగ్‌కు మరో 4 రోజులు మాత్రమే మిగలడంతో ప్రచార వేగం పెంచారు. అభ్యర్థుల వద్ద ఉన్న రిపోర్టుల ఆధారంగా వెనుకబడిన గ్రామాల నేతలను పిలిచి బలోపేతం చెయ్యాలని సూచిస్తున్నారు. గోపాలపురం నియోజవర్గంలోని4మండలాల పరిధిలో120గ్రామాలుఉండగా దాదాపు అన్ని గ్రామాల్లోనూ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేశారు. తమకు అనుకూల పరిస్థితులు ఉన్న గ్రామల్లో రెండోసారి వెళ్లి ఓటర్ల ఓట్లు అభ్యర్థించారు. గ్రామస్థాయిలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతరనేతలు ఎమ్మెల్యేతరఫున ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.ఈనెల11వతేదీ 5గంటలకు మైక్‌లు మూగబోనున్న నేపథ్యంలో ఓగ్రామానికివెళ్లినా మైక్‌లలో ఊదరగొడుతున్నారు. ఎల్‌ఈడీ స్క్రీన్ల ఆటోలు, మైక్‌సెట్ల ఆటోలు గ్రామాల్లో నిమిషం తీరిక లేకుండా తిరుగుతున్నాయి. వైసీపీ, తెదేపా ఉమ్మడి అభ్యర్థుల ప్రచారం దాదాపు 2 నెలల క్రితం నుంచి చేస్తుండగా కాంగ్రెస్‌, బహుజన సమాజ్‌వాద్ పార్టీ, ఇతర ఇండిపెండెంట్ పార్టీల అభ్యర్థులు గత వారం



నుంచి ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచార తీరును ఎన్నికల సంఘం నిమియమించిన ప్రత్యేక అధికారులు పరిశీలిస్తున్నారు.

**-ఎవరిధీమావారిది..**సార్వత్రికఎన్నికలబరిలోగోపాలపురం నియోజక వర్గం నుంచి 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ అధికార వైసీపీ అభ్యర్థి తానేటి వనిత, కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు మధ్య మాత్రమే ప్రధానంగా పోటీ నెలకొంది. కాంగ్రెస్‌, బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థులు కూడా బడిలో ఉన్నా వారి ప్రభావం పెద్దగా ఉండదు. ఈ నేపథ్యంలో ప్రధానఅభ్యర్థులల్కెన తానేటి వనిత, మద్దిపాటి వెంకటరాజు ఎరికి వ్యూహాల్లో వారు ఉన్నారు. ఎత్తులకు పై ఎత్తు వేస్తూ ముందుకు వెళుతున్నారు. నెలరోజులకిందటి వరకు రెండు పార్టీల్లోనూ లుకలుకలు ఉండగా వాటిని సరిచేసుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం అభ్యర్థులు చేశారు. మట్టిపాటి వెంకటరాజు విషయంలో సాక్షత్తు చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళనకు దిగిన నేప్యథంలో ఆ గొడవను అధినేత ఓ కొలిక్కి తీసుకువచ్చారు. దీంతో మద్దిపాటికి వ్యతిరేకంగా పనిచేసిన ముళ్లపూడి బాపిరాజు ఇప్పుడు కలిసి పనిచేస్తున్నారు. అలాగే తానేటి వనిత కూడా కొన్ని గ్రామాల్లో నేతలు, కార్యకర్తల మధ్య నెలకొన్న అంతరాన్ని తొలగించి పార్టీకోసం చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ రెండు పార్టీల్లోనూ ఉన్న నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిమీదకు వచ్చిన ప్రచార పర్వాన్ని ముమ్మరం చేసి దాదాపు పూర్తిచేశారు.

– ఇక ఓటర్లే కీలకం.. అటు వైసీపీ, ఇటు కూటమి పార్టీలు ఇప్పటి ఎవరి స్థాయిలో వారు ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఇక చేయాల్సి ఓటర్లే అంటూ అంటూ అభ్యర్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ భవితవ్యం ఓటర్ల చేతుల్లోనే ఉందంటున్నారు. గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండగా 2019లో వైసీపీ ఇక్కడ గెలిచింది. దీంతో కంచుకోటకు బీటలు వాలినట్లయ్యింది. 2019 ఎన్నికల్లో ఓటర్లు ఏక పక్ష వైఖరి ప్రదర్శించి వైసీపీకే పట్టంకట్టడంతో తలారి వెంకటరావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఏకంగా 37,280 ఓట్లమెజార్టీ ఇచ్చారు.కానీ ఈ సారి ఆ పరిస్థితి లేదు. గతంలో ఫ్యాన్ ప్రబంజనంలో కొట్టుకొచ్చిన అభ్యర్థులు ఎమ్మెల్యేగా ఎన్నికైపోయారు. కానీ ఈ సారి అందుకు భిన్నంగా ఉంది. అటు కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు, ఇటు వైసీపీ అభ్యర్థి తానేటి వనిత మధ్య టఫ్‌ఫైట్ ఉన్నట్లువిశ్లేషకులు చెబుతున్నారు. ఎవరు విజయం సాధించినాఅతితక్కువమెజార్టీతోనేబయటపడతారనే వాదనలు వినిపిస్తున్నాయి. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరు తమకు ఓటు వేస్తారని వైసీపీ వర్గాలు చెబుతుంటే...అభివృద్ధి జరగలేదనే కోణంలో తమను గెలిపిస్తారని కూటమి శ్రేణులు చెబుతున్నాయి.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన భారీ బహిరంగ సభ



**కూనవరం, మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 9వ తేదీన కూనవరం పోలీస్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసరావు తెలంగాణ మంత్రి కాంగ్రెస్ నాయ నిర్వహిస్తామని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చోరగున్న తుమ్మల నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కే సాంబశివరావు తదితరులు పాల్గొంటున్నారని మంతెన సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. వి.ఆర్ పురం మండలం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని సీతారాం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి బి కిరణ్ మేకల నాగేశ్వరరావు పాయం సీతారామయ్య సిపిఐ డివిజన్ నాయకుడు మోహన్ రవు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌తో ఉద్యోగుల ఇబ్బందులు

**- యు.టి.ఎఫ్**



**కూనవరం, మేజర్ న్యూస్ :** చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మండల కేంద్రము లో కాకుండా నియోజకవర్గ కేంద్రంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం వల్ల అన్ని మండలాల నుంచి ఎలక్షన్ డ్యూటీ పడిన సిబ్బంది దాదాపు 100 కి.మీ దూరం నుండి ఎటువంటి రవాణా సౌకర్యాలు లేని కారణంగా కిరాయి వాహనాలు మాట్లడి ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతూ వస్తే పోస్టల్ బ్యాలెట్ అప్లై చేసినప్పటికీ మీ ఓటు ఇక్కడ నమోదు కాలేదని మీరు వెంటనే ఫారం 12 పూర్తి చేసి కౌంటర్ లో ఇస్తే మీకు ఓటు హక్కును కల్పిస్తామని చెప్పి చివరకు పోస్టల్ బ్యాలెట్ ఒక రోజులో ఇచ్చే అవకాశం లేదని, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ద్వారా ఆన్ లైన్ లో అప్రోవల్ చేస్తే తప్ప మీకు పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే అవకాశం లేదని చెప్పడంతో సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల అధికారిని కలిసి విలీన మండలాల ఉద్యోగులు తమ గోడును వినిపించినప్పటికి మీకు పోస్టల్ బ్యాలెట్ ఒక రోజులో ఇచ్చే ప్రక్రియ లేదని, మీరు మరోక రోజు రావాలని చెప్పడంతో ఎంతో దూరం నుంచి వచ్చినప్పటికి ఓటు హక్కును వినియోగించు కోకపోవడంతో ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

## మన్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి

**- ఘన నివాళులర్పించిన పోలీస్ అధికారులు, నాయకులు**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్‌:**జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్, అల్లూరి జంక్షన్, జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉన్న అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహాలకు పోలీస్ అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న అల్లూరి సీతారామరాజువిగ్రహానికిస్థానికసీఐఎన్ సన్యాసినాయుడు, సిబ్బందిపూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకోసం, వారిపై జరిగే దాడులు, అగయిత్యాలు, భారతదేశ స్వాతంత్ర్య కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, అతి చిన్న వయస్సులో దేశం కోసం, ప్రాణాలర్పించినస్వాతంత్ర్య సమరయోధుడు సీతారామరాజును మరువలేమన్నారు.

అలానే జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సీతారామరాజు విగ్రహ దాత ముదునూరి సూర్యనారాయణ రాజు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలానే అల్లూరి జంక్షన్ వద్ద సీతారామరాజు విగ్రహానికి ప్రజా సంఘాలు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు తూరంగిలో ఘన నివాళులు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు కాలనీ , తూరంగిలో అల్లూరి శతాబ్ది వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సినీ నిర్మాత పి.డి.ఆర్. ప్రసాద్ రెడ్డి అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజనుల సమస్యలపై వారికి అండగా నిలబడి చేసిన పోరాటం స్వాతంత్ర పోరాటంలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. అల్లూరి త్యాగా లను, ధైర్యాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని పనిచేయా లన్నారు. ఈ సందర్భంగా తూరంగి ప్రాంతంతో తమకు ఉన్న అనుబంధాన్ని ప్రసాద్ రెడ్డి గుర్తు చేసుకొన్నారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి అజయ్ కుమార్, జోగా అప్పారావు లు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో గిరిజనులు నేటికీ నిర్లక్ష్యానికి గురౌతున్నారని, హక్కులు ఉన్నా అవి గిరిజనులకు అందడంలేదని, భూములు కోల్పోవడం, అటవీ ఉత్పత్తులకు సరైన ధరలు రాని పరిస్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వై.రాంబాబు, చిట్టిమేను ప్రసాద్, భవాని, దమ్ము వరాలు, మంగ, వేపాడ శ్రీనువాసు, కణితి నరసింహామూర్తి, జయ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వెన్ను విరిచిన అకాల వర్షం

**- అరటి రైతు కుదేలు.. ధాన్యం రైతు దిగులు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** అకాల వర్షం రైతులు వెన్నుకు విరిచింది చేతికి అందిన ధాన్యం తడిచిపోయింది అసలే ధర లేదని దిగులు పడుతున్న అరటి రైతును కుదేలు చేసింది. ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉందని ధాన్యం ధరలో కోత పెడుతున్న రైస్ మిల్లర్లకు మరింత ఊతమిచ్చేలా ఈ అకాల వర్షం వచ్చిందని ఇప్పుడు తడిచిన ధాన్యం మరింత ఎక్కువ తేమశాతం ఉందని సాకుగా చూపెడుతూ రైతుల వద్ద మరింత తక్కువ ధరకు కొనే ప్రయత్నం చేస్తారని రైతులు వాపోతున్నారు. మే 7వ తేదీ మంగళవారం పెరవలి మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు అనేక అరటి తోటలు నేలమట్టమయ్యాయి. దీంతో ధర లేదని దిగులుపడుతున్న అరటి రైతుకు గోరు చుట్టిపై రోకటి పోటు లా తమ కళ్ళ ఎదుట అరటి పంట నాశనం అవ్వటంతో దిక్కు తోచని స్థితిలోకి పడ్డారు పెరవలి మండల వ్యాప్తంగా సుమారు 50 శాతం మంది రైతులు ధాన్యం పంటను యంత్రాల ద్వారా కోసి రోడ్లపై ఆరు పెడుతున్నారు 30% మంది రైతులు ఇప్పటికే ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించారు. మిగిలిన 20 శాతం మంది పంటను కోయవలసి ఉంది కోయవలసిన పంటచేలు పడిపోవడం కోసిన వరిపంట ధాన్యం రోడ్లపై తడిసిపోవడంతో వరి రైతులు దిగాలుగా కూర్చున్నారు.. ఇది ఇలా ఉండగా మరొకపక్క వేసవి తాపంతో అల్లాడిపోతున్న జనాలకు ఈ భారీ వర్షం వల్ల కాస్త ఉపశమనం కలిగింది పెరవలి మండలవ్యాప్తంగాఉరుములు,గాలులతో కూడిన భారీ వర్షంపడింది.ఇటీవల కొద్ది రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఎండ తీవ్రత ఉక్కబోత అధికంగాఉండడంతో ప్రజలుతల్లడిల్లిపోయారు.ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో వాతావరణం ఆహ్లాదభరితంగా మారి ప్రజలకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగింది.ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై మధ్యాహ్న సమయంలో భారీ వర్షం కురవడంతో ఎండ నుండి ప్రజలు ఉపశమనం పొందారు రెండు గంటలు సేపు ఏకదాటిగా కుండ పోత వర్షం కురవడంతో ప్రజలు సేద తీరారు ఏది ఏమైనా ఈ అకాల వర్షం రైతులకు ఆవేదన... సామాన్య ప్రజలకు ఆహ్లాదం కలిగించిందని చెప్పవచ్చు.

# ప్రచారంలో దేవు మధు వీరేష్ -టీం జోష్









**- టీ టైం ఉదయ్‌కి రెండు లక్షల మెజారిటీ**

**తునిలో సైకిల్ దూకుడు**

**సుడిగాలిలా ఇంటింటి ప్రచారంలో మధు వీరేష్ టీం**

**తుని ,మేజర్‌న్యూస్ :**తుని నియోజకవర్గపరిధిలో స్వేచ్ఛగా ,నిర్భయంగా ,ప్రశాంత మైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియో గించుకునేలా జనసైనికులు , వీరమహిళలు ఈ ఆఖరి ఎన్నికల కీలక సమయంలో నిరంతరం కృషి చేయ్యాలని కోరుతూ అదే విధంగా తుని రూరల్ మండలం డి.పోలవరం,కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి సుడిగాలి పర్యటన చేసారు. ఈ సందర్భంగా జనసేన కాకినాడ పార్లమెంట్ తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవు మధు వీరేష్ ఓటర్లకు ఎంపి టీటైం ఉదయ్ కి 9లో గ్లాసు ,తుని ఎమ్మెల్యే అభ్యర్థినికి 4 ఓ సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఆఖండ మెజార్టీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసైకికులు,వీర మహిళలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# అల్లూరి ఆశయాలతో ముందుకు వెళ్లాలి



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రతిఒక్కరు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలతో ముందుకు వెళ్లాలని పలువురు వక్తలు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలువేసినివాళులర్పించారు. ఆత్రేయపురం అల్లూరి సీతారామరాజు సెంటర్లో ఉన్న విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు పార్కు వద్దనున్న విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, క్షత్రియ సేవా సమితి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దార్కూరు పంచాయతీలో నీటి సమస్యను పరిష్కరించింది

### ఎవరో చెప్పాలని వైసీపీకి సవాల్ విసిరిన సర్పంచ్



**కూనవరం,మేజర్‌న్యూస్ :**కూనవరం మండలం పెద్దఆర్కూర్ పంచాయతీ పరిధిలోని గ్రామాలు అయిన భగవాన్ పురంలో పైప్‌లైన్ , బండారు గూడెంలోని మినీ ట్యాంకు పైప్‌లైన్ బోర్‌వెల్,పెద్ద ఆర్కూర్‌లో పైపులైన్లు ఇంటింటి కొళాయిలు ,నేను సర్పంచ్ అయిన తర్వాతే అనేక సందర్భాల్లో చింతూరు ఐటిడిఏ పిఓగారికి చెప్పగా వారు కొంత నిధులు ఇవ్వగా కలెక్టర్ సుమిత్ కుమార్ గారిని పాడేరు వెళ్లి క్రీవెన్స్ లో కలిసి ప్రత్యేక నిధులు రాబట్టి మంచినీటి ఎద్దడిని తీర్చడానికి కృషి చేసినాను ,కానీ నేను కృషిచేసి నిధులు సాధించి పూర్తిచేసిన పనులను, ఎమ్మెల్యే వైసీపీ ప్రభుత్వం వాళ్ల కరపత్రంలో వాళ్లు ఏదో అభివృద్ధి చేసినట్టు పైన తెలిపిన గ్రామాలలో మంచిది సదుపాయం కల్పించినట్టు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుపడాలని సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినారు ,అబద్ధాలు అసత్యాలు చెప్పటానికి వైసీపీ పార్టీ నాయకులకే ఆ క్రెడిట్ దక్కుతుందని అని అన్నారు ,దమ్ముంటే వైసీపీ ఎమ్మెల్యే ధనలక్ష్మి కానీ వైసీపీ నాయకులు కానీ గ్రామపంచాయతీ లో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరినారు, ఎం,జి,ఎన్,ఆర్,ఇజి,ఎస్ నిధులతో గ్రామ సచివాలయం నిర్మాణం జరిగినది, అవి కేంద్ర ప్రభుత్వం నిధులు, అని ,2003 గవర్నమెంట్ లో సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా ఉపాధి హామీ పథకం వచ్చిందని అప్పటికి వైసిపి ప్రభుత్వం పుట్టలేదు అని కానీ ఆ నిధులను కూడా వైసిపి ప్రభుత్వం తెచ్చినట్టు తన కరపత్రంలో వ్రాసుకోవడం చాలా దుర్మార్గమని సర్పంచ్ అన్నారు ,నాడు నేడు పనుల పేరు చెప్పి వైసీపీ కార్యకర్తలే మెటీరియల్ సప్లై పేరుతో ఆ నిధులను దోచుకున్నారని ఎక్కడా స్కూల్స్ లో, నాడు నేడు పనులు జరిగినట్లు పూర్తయినట్లు ఆనవాళ్లు లేవని ఆమె అన్నారు, కేంద్ర ప్రభుత్వం జల్,జీవన్ మిషన్ పథకం క్రింద నిధులు కేటాయిస్తే ఆ నిధులను కూడా వైసిపి ప్రభుత్వం కార్యకర్తలే పనులు చేయకుండా డబ్బులు డ్రా చేసుకున్నారని ఈ అన్నిటికీ ఆర్కూర్ గ్రామపంచాయతీలో చర్చ పెట్టడానికి సర్పంచ్ గా నేను సిద్ధం వైసిపి ప్రభుత్వం కానీ నాయకులు సిద్ధమా అని? ఎద్దేవ చేసినారు, ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కడా తట్ట మట్టి పోయని వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే గ్రామపంచాయతీ సర్పంచ్ అయిన నేను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి చిన్న చిన్న పనులు కలెక్టర్ గారి సహకారంతో పూర్తిచేస్తే వాటిని కూడా వైసిపి ప్రభుత్వం చేయించినట్టు చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉన్నది అని సర్పంచ్ ఎద్దేవా చేసినారు, అంతేకాకుండా మండలంలోని అనేక చోట్ల సిసి రోడ్లు అవసరాన్ని గుర్తించి చింతూరు ఐటిడిఏ పిఓ గారిని కలిసి లిఖితపూర్వకంగా దరఖాస్తులు ఇవ్వగా ఎన్,ఆర్,ఈజీ,ఎస్ నిధులతో అధికారులు సిసి రోడ్లు మంజూరు చేయించినారు అవి కూడా ఎమ్మెల్యే నేనే మంజూరు చేయించినట్లు గొప్పలు చెప్పుకోవడానికి కొంచమైనా అర్థం ఉండాలిఆనిధులు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కావని, ఈ,జీఎస్ ,నిధులను ఎమ్మెల్యే నిధులుగా ప్రచారం చేసుకోవటాన్ని ఖండిస్తున్నాం అని సర్పంచ్ అన్నారు. 2022 జూలైలో పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల వచ్చిన వరదలకు మండల హెడ్ క్వార్టర్ అయిన కూనవరం, టేకుల బోరు గ్రామాలలో ఇండ్లలో అడుగు మందాన ఒండ్రు మట్టి పేరుకుపోయి అక్కడి ప్రజలకు నిలువ నీడ లేక వేరువేరు గ్రామాలు తరలి వెళ్లి కుటుంబాలతో నెలలు తరబడి తలదాచుకొని చాలా ఇబ్బంది పడ్డారు కనీసం వారిని పలకరించడానికి రాని ఎమ్మెల్యే వైసిపి ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి అని తప్పుడు కరపత్రాలు ముద్రిస్తూ తప్పులు ప్రచారాన్ని చేసుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని సర్పంచ్ అన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరం జయంద్ర నగర్‌లోని డీమార్ట్ ఎదురుగుగా ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. రోజురోజుకి వేసవి తాపం పెరిగిపోతుండటంతో అధిక ఎండలు దృష్టిలో వుంచుకుని ఈ మజ్జిగ చలి వేంద్రం ను ఏర్పాటు చేసినట్లు ఆసరా ఫౌండేషన్ ఛైర్పర్సన్ దాసరి కేదారి తెలిపారు. నెల రోజులు పాటు ప్రజలకు ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వనిత, రాజీ, వెంకటి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# వినోదం, వికాసం, విజ్ఞానం కోసమే సమ్మర్ క్యాంప్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో యాసలపు సూర్యారావు భవనంలో మంగళవారం సమ్మర్ క్యాంప్ పిసిసి గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, ఎం.ఆర్. కాలేజి హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ గంగాధరుడు, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. దీనికి ముందుగా మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామారాజు శత వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ సంవత్సరం ఈ సమ్మర్ క్యాంప్ ప్రారంభించడం ఎంతో సంతోషమని, విజ్ఞానం, వినోదం, వికాసం విద్యార్థులకు అందిచడానికి ఈ సమ్మర్ క్యాంప్ ఉపయోగపడుతుందని, అలాగే సమ్మర్ క్యాంప్ నిర్వహణకు సహకరిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అకాల వర్షం రైతు కంట కన్నీరు

## - నేలనంటిన అరటి తోటలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో మంగళవారం వీచిన గాలులకు వర్షానికి చేతికి అందొచ్చిన అరటి పంటలు, ఉద్యాన పంటలు పూర్తిగా నేలనంటాయి. పూర్తిగా పెట్టుబడి పెట్టి చేతికి అందొచ్చిన పంట పాడైపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉండి రైతులు కంట కన్నీరు మిగిలింది. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# అన్ని కులాల వారు ఎన్డీఏ కూటమి గెలుపుకు సహకరించాలి : దాసరి రాము

### -ఎన్డీఏ కూటమి గెలుపుకు అందరూ సహకరించాలి: దాసరి రాము



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** అన్ని కులాలవారు ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కాపు, తెలగ, బలిజ జేఏసీ దక్షిణ భారతదేశ కన్వీనర్ దాసరి రాము పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరంలో మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన బీసీ, ఎస్సీ నాయకులతో చర్చించి ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. పేద వర్గాల వారికి రాజ్యాధికారాన్ని అందించాలని దృఢ నిశ్చయంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అటు భారతీయ జనతా పార్టీతో, ఇటు తెలుగుదేశం పార్టీతో కలిసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు కృషి చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇసుక మాఫియా, మద్యం మాఫియా వలన సామాన్యుడు అన్నింటా బలైపోయాడని అన్నారు. ఈ మాఫియా సొమ్మును ప్రస్తుతం వైకాపా నాయకులు ఎన్నికలలో ఓట్లు కొనేందుకు వినియోగిస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం అప్పులు తెచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలను అందిస్తుందని అన్నారు. అప్పులు చేస్తే గాని ప్రభుత్వం గడవలేని పరిస్థితిలోకి వచ్చేసిందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఇచ్చిన ఓటు హక్కును వినియోగించుకోకపోతే ఎవరైనా చనిపోయినట్లే లెక్క అని, ఓట్లను డబ్బుకు అమ్ముకుంటే ఆత్మాభిమానాన్ని అమ్ముకున్నట్టేనని అన్నారు. నీతి నిజాయితీ గల నాయకులను ప్రజలందరూ వచ్చి ఎన్నికలలో ఎన్నుకోవాలని ఆయన సూచించారు. అమలాపురం పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను, అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ లను ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం మండలంలో అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో దాసరి రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సహా సమన్వయకర్త నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, బీజేపీ జాతీయ కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్ కుమార్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సాదనాల జెడి, దొమ్మేటి సాయి కృష్ణ, నాయకులు నల్లా అజయ్, సంజయ్ యల్లమెల్లి చిట్టిబాబు, అన్నాబత్తుల అనుబాబు, ఆదిమూలం సూరయ్య కాపు, పప్పుల సాయిబాబు, తాటికాయల శ్రీను, తోట శ్రీను, కర్రీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఇ.ఆర్.పి. సర్వేను తనిఖీ చేసిన కోఆర్డినేటర్ 'చామంతి'



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించే సర్వేలో భాగంగా మంగళవారం కాకినాడ జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ మరియు సిఎంఒ చామంతి నాగేశ్వరరావు మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తిం పు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లల సమాచారాన్ని సేకరిస్తున్న ఐఇఆర్పి సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో సదరన్ స్లాట్‌లు బుక్ చేయించి సదరం సర్టిఫికెట్స్ వచ్చే విధంగా చూడాలని, మాటలు రాని పిల్లలను భవిత సెంటర్‌కు వచ్చే విధంగా మొబలైజ్ చేసుకుని, వారికి స్పీచ్ థెరపి ఇవ్వాలని, సెరిబ్రల్ పాలసి పిల్లలకు ప్రతీ మంగళవారం సమగ్ర శిక్ష ద్వారా ఉచితంగా అందజేస్తున్న ఫిజియోథెరపి సౌకర్యం వారికి కల్పించాలని, ఐఇఆర్పిలకు సిఎంఒ చామంతి నాగేశ్వరరావు సూచించారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 6 సం.లు పూర్తి చేసుకున్న పిల్లలను గుర్తించి, 2024-25 విద్యా సంవత్సరంలో వారిని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడానికి సమాచారం సిద్ధం చేసుకోవాలని, ఐఇఆర్పిలకు, అంగన్‌వాడీ టీచర్‌లకు సూచించారు. ఆయన వెంట ఐఇఆర్పి బి.దుర్గాప్రసాద్ రెడ్డి, ఆనందరావు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారంలో మాజీ విభిన్న ప్రతిభవంతుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారం జగ్గంపేట పద్మనాభ నగర్‌లో మంగళవారం రాత్రి జరుగుతుండగా రాష్ట్ర విభిన్న ప్రతిభవంతుల వయోవృద్ధుల మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. నెహ్రూ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు తీసుకున్న దివ్యాంగులు వయోవృత్తుల పెన్షన్ కోసం నిర్ణయం చరిత్రత్మకమైనదని 6000, 10000, 15000 విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ పెంచడం జరిగిందని 4000 రూపాయలు అవ్వ తాతలకు పెన్షన్ పెంచడం జరిగిందని టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలంటే జగ్గంపేట నియోజకవర్గం నుండి జ్యోతుల నెహ్రు అన్నను ప్రజలను ఆయన గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిఎస్ వి ఎస్ అప్పలరాజు, కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర అధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పక్షపాతి సిఎం జగన్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం బ్రాహ్మణ పక్షపాతిగా నిరూపించుకుందని రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. ఈ ఐదేళ్లలో బ్రాహ్మణ సంక్షేమం కోసం రూ.750 కోట్లకు పైగా వెచ్చించడం జరిగింది అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు ఎంపీ సునీల్ కు మద్దతుగా మంగళవారం నియోజవర్గ పరిధిలోని కరప, పాతర్లగడ్డ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పౌరోహిత్యంపై ఆధారపడ్డ పురోహితులు ముహూర్తాలు లేని మూఢం వంటి సమయాలలో ఇబ్బందులు పడుతున్నారని అది దృష్టిలో పెట్టుకుని ఆ సమయంలో వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి తాను చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. అదేవిధంగా ఎక్కడైతే అపరకర్మలు చేసుకునేందుకు అదేవిధంగా శుభకార్యాలు చేసుకునేందుకు భవనాలు లేవో ఆ రెండు భవనాలు ఇచ్చేందుకు కూడా సీఎం అంగీకరించారని తెలిపారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా తొలిసారిగా ఏకతాటి పైకి వచ్చి పూర్తిగా వైసిపికి మద్దతు పలుకుతున్నారని, తాను చేస్తున్న పర్యటనలో ఇది బహిర్గతంగా వ్యక్తం అయింది అన్నారు. 50 సంవత్సరాలు దాటిన పురోహితులు ప్రైవేట్ ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు ఫించను ఇచ్చే విషయాన్ని కూడా సీఎం దృష్టికి తెగా అది కూడా పరిగణలోకి తీసుకున్న విషయాన్ని వెల్లడించారు. కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థితో పాటు ఏడు శాసనసభ నియోజకవర్గంలో బ్రాహ్మణులు వైసీపీకి ఓటు వెయ్యాలని శ్రీకాంత్ కోరారు. బ్రాహ్మణ సామాజికవర్గంతోపాటు వైశ్య, ఇతర సామాజికవర్గాలు కూడా జగన్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉంది అన్నారు. దేవదాయశాఖలో పనిచేసే అర్చకులకు జీతాలు పెంచడం, వంశపారంపర్య హక్కులు కల్పించడం, పదవి విరమణ తొలగించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేశారని ప్రశంసించారు. బ్రాహ్మణ సంఘాల నాయకులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.

# ముఖ్యమంత్రి జగన్ విజయానికి ఎన్‌ఆర్‌ఐలు ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో సీఎం జగన్ ను మరొకసారి ముఖ్యమంత్రి చేసేందుకు ఒక ప్రవసాంధ్రులు రాష్ట్రంలో గల 175 నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. మంగళవారం సామర్లకోటలో గల వైఎస్ఆర్సిపి అభ్యర్థి దవులూరి దొరబాబు క్యాంప్ ఆఫీసులో ఎన్నారైలు బృందం ప్రతినిధులు యూరప్ కన్వీనర్ యల్లాప్రగడ కార్తిక్ (అమెరికా) ప్రవాసాంధ్రులు కృష్ణారెడ్డి (అమెరికా)లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య ఆరోగ్యం విషయంలో జగన్ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో అమెరికా తరహా ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందని వారు పేర్కొన్నారు.తాము ఇచ్ఛాపురం వరకు జగన్కు మద్దతుగా ప్రవసాందుల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే టిడిపి నాయకులు నిమ్మగడ్డ రమేష్ చేసిన పని వల్ల అవ్వ తాతలకు పింఛన్లు రాక ఇబ్బంది పడుతున్నారని వారు పేర్కొన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను భూమి రైతు యజమానుల కొరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా వైఎస్ జగన్ సీఎం అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. 1700 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి ఎప్పటి వరకు 6000 గ్రామాల్లో ఇప్పటి వరకు సర్వే నిర్వహించినట్లు వారు తెలిపారు. భూమి టైటిలింగ్ యాక్ట్ వల్ల రైతులు రైతుల భూములను వైస్సార్సీపీ ప్రభుత్వం లాక్కుంటుందన్న దుష్ప్రచారాన్ని చంద్రబాబు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని కోరారు. చంద్రబాబు నాయుడు కూటమి పక్షాలు చేస్తున్న దుత్ర్పచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని తెలిపారు అలాగే ప్రభుత్వ స్కూల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవసాంధ్రులు బ్రహ్మ రెడ్డి కిషోర్ యాదవ్ సారధి రెడ్డి (నెదర్లాండ్) కృపా సాగర్ (ఐటీ వింగ్ స్టేట్ సెక్రటరీ) మురళీకృష్ణ దితరులు పాల్గొన్నారు.

# వాతావరణం మార్పుతో ఒక్కసారిగా భారీ వర్షాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వాతావరణం మార్పుతో ఒక్కసారిగా భారీ వర్షాలు ఉరుములు-మెరుపులు-ఈదురు గాలులతో మంగళవారం ఉదయం సామర్లకోట పట్టణ, మండలాల్లో భారీ వర్షం కురిసింది. గత రెండు నెలల నుండి అధిక ఎండలు, అధిక ఉష్ణోగ్రతలతో తల్లడిల్లిపోయిన ప్రజానీకం,మంగళవారం కురిసిన భారీ వర్షంతో వాతావరణం చల్లబడి కాసింత ఉపశమనం కలిగించింది. మరో నాలుగు రోజులు పాటు జిల్లాలో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం వున్నట్లు వాతావరణ శాఖ నుండి సమాచారం.

**మురుగునీటిలో సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్ -** సామర్లకోట పట్టణ పరిధిలో కురిసిన భారీ వర్షానికి సామర్లకోట బస్టాండ్ మురుగునీటితో దర్శనమిస్తుంది. పట్టణంలో పలు మేజర్ డ్రైన్‌లోని పూడిక వ్యర్థాలు తొలగించకపోవడంతో వర్షం కురుస్తున్న ప్రతిసారి సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్ మురుగు నీటితో నిండిపోతుంది. ఈ కారణంగా పలు ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు దిగేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. లిసామర్లకోట శానిటేషన్ అధికారుల నిర్లక్ష్యం సామర్లకోట పురపాలక సంఘం కారణంగానే పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రైన్లో పూడిక వ్యర్థాలు పేరుకుపోయి వర్షం కురిసిన ప్రతిసారి రోడ్లపై మురుగునీరు పొంగి, ప్రవహించి దుర్వాసన వెదజల్లుతూ పలువురు ప్రయాణికులు, పాదుచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందనీ పలువురు పేర్కొంటున్నారు.

# పి.బి.దేవంలో దొరబాబు సతీమణి చంద్రకళ, సునీల్ సతీమణి బిందూ ప్రచారం



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని పెదబ్రహ్మదేవం గ్రామంలో మంగళవారం పెద్దాపురం నియోజక వర్గం వైయస్ఆర్‌సిపి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దవులూరి దొరబాబుకు, ఎం. పి. అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కు ఆశీస్సులు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీ అందించాలని కోరుతూ దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ, చలమలశెట్టి సునీల్ సతీమణి బిందూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎంపిటిసి సభ్యులు మలకల సూర్యారావు, పంచాయితీ సర్పంచ్ నీల పాల సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ మలకల సత్య,సొసైటీ అధ్యక్షుడు వరాలవాబు,గ్రామ పంచాయితీ సభ్యులు,కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని గ్రామమంతా ప్రచారం నిర్వహించారు.అనంతరం మలకల చంటిబాబు ఏర్పాటుచేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు దవులూరి సుబ్బారావు, చంద్రకళ,రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు.పెద్దాపురం నియోజకవర్గానికి గత నలభై సంవత్సరాల తర్వాత స్థానిక నాయకుడు అయిన దొరబాబు కు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వచ్చింది అని కావున నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ ఐక్యంగా పనిచేసి దొరబాబుని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ అందించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వైవిబి ప్రసాదరావు, మలకల చంటిబాబు, మలకల ప్రభ, తోటకూర పెద రామారావు, బందారు సత్యనారాయణ,తోటకూర సత్తిబాబు,సూర్య ప్రభాకర రావు, ఓదూరు రాంబాబు,చెవ్వాకుల వెంకన్న బాబు,కోరుప్రోలు కృష్ణార్జున,లొల్ల గణేష్ యాదవ్,శ్రీను యాదవ్,అడపా శ్రీను తదితరులు అధిక సంఖ్యలో వైఎస్ఆర్‌సిపి అభిమానులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్ అందలేదా ?

## - కంట్రోల్ రూమ్ కు కాల్ చేయండి

## - ఆర్వో జే.వెంకటరావు సూచన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఓటరు సమాచార స్లిప్ అందకపోతే అటువంటి ఓటర్ల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకట రావు తెలిపారు. మంగళవారం ఆయన ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రగతిపై ఎన్నికల సిబ్బంది, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నియోజకవర్గం లో 234 పోలింగ్ బూత్ ల పరిధిలో ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేశామన్నారు. ఎక్కడైనా ఓటర్ స్లిప్పులు అందకపోతే అటువంటి ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. సిటీ నియోజకవర్గంలో ఓటరుగా ఉండి ఓటరు సమాచార స్లిప్పు అందకపోతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0884 2349400 నెంబర్ కు కాల్ చేస్తే పూర్తి సమాచారాన్ని అందిస్తామన్నారు. ఓటరు గుర్తింపు సంఖ్య, పోలింగ్ బూత్ నెంబర్, పోలింగ్ స్టేషన్ చిరునామా సహా అన్ని వివరాలను కాల్ సెంటర్ లో తెలియచేస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పనిచేస్తుందని రిటర్నింగ్ అధికారి వెంకటరావు చెప్పారు. సిటీ నియోజకవర్గ ఓటర్లు అవసరమైతే ఈ కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వంద శాతంవిద్యాకానుక కిట్లను అందజేసేలా చర్యలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తెరిచేనాటికి వంద శాతం విద్యాకానుక కిట్లను అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎ. మధుసుదనరావు, కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి బొరుసు వీర వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్ ను మంగళవారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మధుసుదనరావు, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేసుకుని విద్యాకానుక కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. మండలంలో 6 నుంచి 10 పదవ తరగతి విద్యార్థులకు నాలుగు రకాల 21,990 నోట్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. వీటిని ఆయా పాఠశాలలకు హెచ్ఎంల ద్వారా అందజేస్తారన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసే విద్యా కానుక కిట్లను రూమ్ లలో భద్రపరచి వాటిని పర్యవేక్షించాలని ఎక్కడ ఏ వస్తువు పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసే స్కూల్ బ్యాగ్స్, టైలు, షూలు, పుస్తకాలు తదితర సామాగ్రిని అన్ని పాఠశాలలకు సరిపడ వస్తాయని వాటిని విపులంగా పరిశీలించి నమోదు చేసుకోవాలని హెచ్ఎం కడలి సాయిరాం, సీఆర్ఎంటీ, పీటీఐ టీచర్స్, ఎంఆర్సీ సిబ్బందికి సూచించారు. ఈ ఏడాది జూన్ 12వ తేదీలోగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యాకానుక కిట్ లను అందజేసేలా తగిన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు

# జమాల్ ఖాన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో 96 కుటుంబాలు చేరిక





**చింతూరు మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సమక్షంలో మంగళవారం నిమ్మలగూడెం గ్రామానికి చెందిన 96 కుటుంబాల గిరిజనలు తెలుగుదేశం పార్టీలో చేరడమైనది. ఈ కార్యక్రమానికి రంపచోడవరం తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిరీష దేవి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక డీఎస్సీ ప్రకటించడం జరుగుతుందని. చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఏజెన్సీ మండలాల్లో పేరుకుపోయిన అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా తాను అంకుటిత దీక్షతో సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు గిరిజన దళితులపై అఘాయిత్యాలు మరణకాండ వంటివి అధికమైనయని. ఇసుక, మట్టి మాఫియాలు, మద్యం కల్తీ వంటివి వారి అజెండాలుగా మారాయి అన్నారు. వీటన్నిటిని ఎదుర్కొని తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి వారి ఆగడాలను ఆకృత్యాలను అడ్డుకోవడం జరుగుతుందని తన శాయశక్తుల పార్టీకి సేవలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నిమ్మలగూడెం గ్రామస్తులకు తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి శిరీష దేవి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీసమన్వయకర్త వంతల రాజేశ్వరి, టిడిపి మాజీ అధ్యక్షులు ఓబిలనేని రామారావు చౌదరి, మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి, నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, గడ్డం సురేష్ చౌదరి, పొదిలి రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు చౌదరి, పోడియం సావిత్రి, జనసేన నాయకురాలు కవిత, పయ్యావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వాసంశెట్టి సుభాష్ విస్తృత పర్యటన



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని 4,5,6,7,6 వార్డులలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ ఓటర్ల ను వ్యక్తిగతంగా కలిసి తమ ఓటును తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి చంద్రశేఖర్, కంచుమర్తి బాబురావు, ఇప్పుడు దినేష్ కుమార్, అక్కల రెస్వాంత్, బ్రహ్మం శీను, కడియాల రాఘవన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

